క్లుప్తంగా

క్యాలెండర్ల ఆవిష్కరణ



చిత్తూరు కలెక్టరేట్ : ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లను తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సుశీల, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

తవణంపల్లె: మండల సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీపీ గీతారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తామని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

21న కాణిపాకంలో తై అమావాస్య పూజలు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఈ నెల 21న శనివారం తై అమావాస్య పూజలు చేయనున్నట్టు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. 21న ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఉభయదారులు, భక్తులు, స్థానికులు పాల్గొనాలని కోరారు.

పంటల నమోదు పూర్తి చేయాలి

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ

యాదమరి: మండలంలో పంటల నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని జంగాలపల్లె, మోర్దానపల్లె గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. వ్యవసాయశాఖకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పై విధంగా ఆదేశించారు. అలాగే పీఎం కిసాన్ పథకానికి రైతుల చేత ఈకేవైసీ చేయించాలని కోరారు. వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

వీసీ ట్రయల్ రన్

చిత్తూరు కార్పొరేషన్: ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయాల్లో వీసీ ట్రయల్ రన్ నిర్వహించారు. ఆ రోజుల్లో విద్యుతు వార్షిక ఆదాయ అవసరాలు, బిల్లుల పెంపుపై ప్రజాభిప్రాయం సేకరించనున్నారు. మంగళవారం ట్రాన్స్‌కో చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయంలో ఈఈ హరి వీసీని పరిశీలించారు. 19 నుంచి సమావేశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.

చౌడేశ్వరిదేవికి పొంగళ్లు



శెట్టిపల్లెలో పశువులకు పూజలు చేస్తున్న రైతులు

బైరెడ్డిపల్లె : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం మండలంలోని శెట్టిపల్లెలో చౌడేశ్వరిదేవి అమ్మవారికి ఘనంగా పొంగళ్లు సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు ఉపవాస దీక్షతో పొంగళ్లు పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గంగమ్మ ఆలయం వద్ద పశువులను ముస్తాబు చేసి పూజ లు చేశారు. అలాగే గంగినాయనపల్లె, జాలారిపల్లె, గొల్లచీమనపల్లె తదితర గ్రామాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

చౌడేశ్వరిదేవికి పొంగళ్లు

బైరెడ్డిపల్లె : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం మండలంలోని శెట్టిపల్లెలో చౌడేశ్వరిదేవి అమ్మవారికి ఘనంగా పొంగళ్లు సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు ఉపవాస దీక్షతో పొంగళ్లు పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గంగమ్మ ఆలయం వద్ద పశువులను ముస్తాబు చేసి పూజలు చేశారు. అలాగే గంగినాయనపల్లె, జాలారిపల్లె, గొల్లచీమనపల్లె తదితర గ్రామాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

గీతా పఠనంపై అవగాహన

బైరెడ్డిపల్లె : భగవద్గీత పఠనంపై త్రైత సిద్ధాంత సేవా సమితి అధ్యక్షులు అశోక్‌బాబు, బాలాజీ, భాస్కర్ అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని బేలుపల్లె, పిచ్చిగుండ్లపల్లె, ఎర్రకదిరేపల్లె గ్రామాల్లో వారు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కల్యాణి, రేఖ, ఉదయ్, వాణిశ్రీ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



శెట్టేరిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

బంగారుపాళెం: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టేరి పంచాయతీలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్యటించారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందజేసి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. దళితవాడలో చివర ఉన్న ఇళ్ల ముందు మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నట్టు గ్రామస్తులు నివేదించారు. అలాగే సీసీ రోడ్లు వేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు పైపులైను ఏర్పాటు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. సంక్షేమ పథకాలకు అర్హత కలిగి పొందనివారు గ్రామ సచివాలయాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సోమశేఖర్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి, ప్రకాష్‌రెడ్డి, బీసీ నాయకులు దొరస్వామి, సుబ్రమణ్యం మార్కొండయ్య, పార్టీ నాయకులు అరుణామల్ రెడ్డి, పాలాక్షిరెడ్డి, నాగరాజ, ఎంపీడీఓ హరిప్రసాద్, తహశీల్దార్ బెన్నురాజ్, వివిధ శాఖల అ ధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు టీ మిట్టూరులో గడప గడపకు..

బంగారుపాళెం: మండలంలోని శెట్టేరి గ్రామ సచివాలయ పరిధిలోని తూంపాయనపల్లె మిట్టూరులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుంచి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హరిప్రసాద్ తెలిపారు.

కమిషనర్ ఆకస్మిక తనిఖీ



రికార్డుల నిర్వహణపై సిబ్బందిని ప్రశ్నిస్తున్న కమిషనర్

చిత్తూరు అర్బన్: నగర పాలక కార్యాలయంలో కమిషనర్ జె. అరుణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పురసేవ కేంద్రం, రెవెన్యూ విభాగం, ప్రజారోగ్య విభాగంలోని బర్త్ అండ్ డెత్ రిజిస్టర్లను, పురసేవ కేంద్రంలో నగదు, చిట్టా పుస్తకాలు, రెవెన్యూ రసీదులను పరిశీలించారు. రెవెన్యూ పన్నుల వసూళ్లకు సంబంధించిన ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో నిర్వహించవలసిన నేపథ్యంలో మాన్యువల్ బిల్ పుస్తకాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 43 బిల్లు పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిపై సమగ్ర విచారణ ఆదేశించారు. పన్నుల చెల్లింపులకు సంబంధించి మాన్యువల్ రసీదులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని, చెల్లింపులు అంతా ఆన్‌లైన్‌లోనే చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించి రిబేటు తదితర అంశాలపై నగరంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

పీహెచ్‌సీ తనిఖీ

ఐరాల: క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీ ఓపీపై ఆరా తీశారు. అనంతరం టీబీ వార్డును పరిశీలించి మాట్లాడారు. రోగులకు దాతల సహాయంతో ప్రతి నెలా రూ.600 విలువైన పౌష్టికాహారాన్ని అందించే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఎస్ఓ రమేష్‌రెడ్డి, జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి గుణశేఖర్, డాక్టర్ పూర్ణలత, సీహెచ్ఓ సుగుణవతి, ఎల్‌డీసీ ఉమాపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న నూతన అధ్యక్షులు

చిత్తూరు రూరల్: అఖిల భారత నాయీ బ్రాహ్మణ సంగీత కళాకారుల అసోసియేషన్ నియోజకవర్గ, మండల అధ్యక్షుల ఎన్నికపై మంగళవారం నగరంలోని ఆ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా మునిరామయ్య, యాదమరి మండల అధ్యక్షుడిగా గోవింద స్వామిని ఎన్నుకున్నారు. వారికి అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గళ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ నియామక పత్రాలు అందజేశారు. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు పేర్కొన్నారు.

క్రికెట్ విజేత నొచ్చుపల్లె



బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

పూతలపట్టు: బండపల్లెలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. నొచ్చుపల్లె జట్టు ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించింది. మాజీ ఎంపీపీ అమ్మిజమ్మ విన్నర్స్, రన్నర్స్ జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, ఎంపీటీసీ ఎత్తిస్, నిర్వాహకులు గోవిందరాజులు, స్వామినాథన్, బల్లు ప్రసాద్ రమణకుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న నిర్వాహకులు

బంగారుపాళెం: సంక్రాంతి సందర్భంగా బంగారుపాళెంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో గెలుపొందిన జట్లకు మంగళవారం నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక సరోజినీ క్రీడామైదానంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు సంబంధించి మంగళవారం ఫైనల్స్ జరిగాయి. దావుద్ లెవెన్ జట్టుపై వెంకట్రావ్ లెవన్ జట్టు విజయం సాధించింది. విన్నర్స్, రన్నర్స్ జట్లకు బహుమతులను అందజేశారు.

బోయకొండ అభివృద్ధిపై సమీక్ష



సమావేశంలో చైర్మన్ శంకర్‌నారాయణ, ఈఓ చంద్రమౌళి తదితరులు

చౌడేపల్లె : బోయకొండలో చేపట్టిన అభివృద్ధి పనులపై గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్‌నారాయణ మంగళవారం సమీక్షించారు. అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఈఓ చంద్రమౌళి, పాలక మండలి సభ్యుడు జె.వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాల మేరకు నిర్మాణాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రద్దీ రోజుల్లో సైతం భక్తులందరికీ ప్రసాదాలు అందించేందుకు సరిపడా సిద్ధం చేసుకోవాలని కోరారు. ఆలయ పరిసరాలకు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బోయకొండ, గంగాపురంలోని దుకాణాల్లో భక్తులకు శీతలపానీయాలు, తినుబండారాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, తీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మల్లికార్జునరెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

బైరెడ్డిపల్లె : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్‌చంద్ర సూచించారు. మంగళవారం బైరెడ్డిపల్లెలో డ్రై డేపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. చిన్నపిల్లలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తల్లిపాలు, పౌష్టికాహారం అవసరమని తెలిపారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని స్పష్టం చేశారు.

వేడుకగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

పలమనేరు : పట్టణంలోని గంగమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం ముగ్గుల పోటీలను వేడుకగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురికి బహుమతులు అందించారు. 20 మందికి కన్సొలేషన్ బహుమతులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఆస్పత్రి కమిటీ చైర్మెన్ చెంగారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి గంగమ్మ గుడి కమిటీ చైర్మన్ కండల నరేష్ హాజరయ్యారు.

కళాతరంగిణి విద్యార్థుల ప్రతిభ

బైరెడ్డిపల్లె : కడప పట్టణంలోని శిల్పారామంలో సోమవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శాస్త్రీయ, జానపద, సాంప్రదాయ, సినీ నృత్యాలతో అలరించిన విద్యార్థులకు శిల్పారామం సీఈఓ శ్యాంసుందర్‌రెడ్డి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలందజేశారు. కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపకుడు రాజేష్‌బాబును సత్కరించారు.

● గోట్ సందడి



సంక్రాంతి పండుగ నేపథ్యంలో చిత్తూరులోని గంగినేని పార్కు, జింకల పార్కులో మంగళవారం సందడి నెలకొంది. కనుమ మరుసటి రోజు చిత్తూరు వాసులు గోట్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ప్రజలు కుటుంబ సమేతంగా పార్కుల సందర్శనకు వెళ్లడంతో సందడి..సందడిగా మారాయి. ఆటలతో ఉల్లాసంగా గడిపారు. రంగులరాట్నం, ఉయ్యాల, జారుడుబల్ల వద్ద పిల్లలు, యువతులు ఉత్సాహంగా గడిపారు.

- చిత్తూరు రూరల్

రహదారుల మరమ్మతులకు నిధులు ప్లీజ్!

- మంత్రికి జెడ్పీ వైస్ చైర్మన్ వినతి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి

యాదమరి : మండలంలో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం తిరుపతిలో మంత్రిని ఆయన కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా కలిశారు. మండలంలో రహదారుల సమస్యలను ఆయనకు నివేదించారు. యాదమరి మండలం తమిళనాడు సరిహద్దులో ఉందని అంతర్రాష్ట్ర రహదారి గుంతలమయం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పలు గ్రామాలకు ఉన్న ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రహదారులు గుంతలమయం అయ్యాయని, వాటిని బాగు చేయించడానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల చెంతకే వైద్యసేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్



తవణంపల్లె : సరకల్లులో..



యాదమరి : కొటాలలో..

ఐరాల: పేదల చెంతకే వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చుక్కావారిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో రోగులు, గర్భిణులు, చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. ఆ తర్వాత మంచానికే పరిమితమైన రోగుల ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య స్థితిని పరిశీలించి సలహాలు–సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పీహెచ్ఎన్ జీవకళ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తవణంపల్లె మండలంలో..

తవణంపల్లె: ఫ్యామిలీ డాక్టర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ దాత్రేయచౌదరి కోరారు. మంగళవారం మండలంలోని సరకల్లు, పుణ్యసముద్రం సచివాలయాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని డాక్టర్ ధాత్రేయచౌదరి, డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. రోగులు, గర్భవతులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీహెచ్ఓ వెంకటరమణ, ఆరోగ్య పర్యవేక్షకులు రాజశేఖర్, హరి, జమయ్య, హెల్త్ అసిస్టెంట్లు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు వరలక్ష్మి, సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ లావణ్య, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

యాదమరి మండలంలో..

యాదమరి: మండలంలోని కొటాల ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. రోగులను యాదమరి వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ పరీక్షించి మందులు అందజేశారు. ప్రతి నెలా రెండవ వారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణతోనే మామిడిలో అధిక దిగుబడి



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి సాగరిక

తవణంపల్లె: మామిడిలో సస్యరక్షణతోనే అధిక దిగుబడి సాధ్యమని ఉద్యానశాఖ అధికారి సాగరిక అన్నారు. మంగళవారం మండలంలోని దిగువ మాఘం ఆర్‌బీకేలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, మామిడి చెట్లకు మొదటి దశలో మందులు పిచికారీ చేసిన రైతులు రెండవ దశలో పూత, మొగ్గదశలో పిచికారీ చేయాలన్నారు.మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రతి రైతూ విధిగా ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.. మండలంలో 850 మంది రైతులు ఈకేవైసీ చే యించుకోవాల్సి ఉందన్నారు. ఈకేవైసీ చేసుకోకపోతే పీఎం కిసాన్ నిధులు అందవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపి, రైతులు పాల్గొన్నారు.

మామిడికి మంచు దెబ్బ



పొగమంచు కారణంగా పూత రాలుతున్న మామిడి

గుడిపాల: కొన్నిరోజులుగా కురుస్తున్న పొగమంచు మూలాన మామిడి పంటకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కొన్నిచోట్ల పూత రాకపోవడం, మరికొన్ని చోట్ల పూత, పిందెలు రాలిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 4 వేల హెక్టార్లలో మామిడిపంట సాగులో ఉంది.ఏటా డిసెంబర్, జనవరిలో మామిడి తోటలకు పూత అధికంగా వస్తుంది. ఈ పూత వచ్చినప్పుడు వాతావరణం అనుకూలిస్తే మంచి దిగుబడులు వస్తాయి. అయితే అధికంగా కురుస్తున్న మంచు మామిడి పంటను దెబ్బ తీస్తోంది. పంటపై ఆశలు వదులుకోవాల్సి వస్తోందని తోటలను కౌలుకు తీసుకున్న రైతులు చెబుతున్నారు. గత ఏడాది కూడా ఇదే పరిస్థితి కలిగిందని, ఈ ఏడాది కూడా మళ్లీ పునరావృతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అవగాహన కల్పిస్తాం

మామిడి తోటలకు నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. పొగమంచు అధికంగా ఉండటం వల్ల తేనెమంచు పురుగు ఆశిస్తుంది. ఇవి పిందెలు, కాడల రసాన్ని పీలుస్తాయి. మసిమంగు ఏర్పడుతుంది. దీని నివారణకు కాన్ఫిడార్ మందు 0.5 ఎంఎల్, సాఫ్ 2గ్రాములు, ప్లానోఫిక్స్ 0.25ఎంఎల్ లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలి.

–హరిక్రిష్టారెడ్డి, ఉద్యానశాఖ అధికారి

22న శాస్త్రీయ నృత్య పోటీలు

చిత్తూరు రూరల్: చిత్తూరులోని రెవెన్యూ భవనంలో ఈనెల 22న శాస్త్రీయ నృత్య పోటీలు నిర్వహించనున్నట్టు ప్రజాహిత సేవా సంస్థ అధ్యక్షుడు రాజరత్నంరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నృత్య పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గలవారు 9908274927 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.